# యిర్మీయా 49వ అధ్యాయము

**1** అమ్మోనీయులనుగూర్చి యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు– ఇశ్రాయేలునకు కుమారులు లేరా?
అతనికి వారసుడు లేకపోయెనా? మల్కోము గాదును ఎందుకు స్వతంత్రించుకొనును? అతని ప్రజలు దాని
పట్టణములలో ఎందుకు నివసింతురు? 2 కాగా– యెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడు– రాగల దినములలో
నేను అమ్మోనీయుల పట్టణమగు రబ్బామీదికి వచ్చు యుద్ధము యొక్క వాయిపు వినబడజేసెదను; అది పాడుదిబ్బ
యగును, దాని ఉపపురములు అగ్నిచేత కాల్చబడును, దాని వారసులకు ఇశ్రాయేలు వారసులగుదురని యెహోవా
సెలవిచ్చుచున్నాడు. 3 హెష్బోనూ, అంగలార్చుము, హాయి పాడాయెను, మల్కోమును అతని యాజకులును
అతని యధిపతులును చెరలోనికి పోవుచున్నారు; రబ్బానివాసురాండ్రారా, కేకలు వేయుడి, గోనెపట్ట కట్టుకొనుడి,
మీరు అంగలార్చి కంచెలలో ఇటు అటు తిరుగులాడుడి. 4 విశ్వాస ఘాతుకులారా– నా యొద్దకు ఎవడును
రాలేడని నీ ధనమునే ఆశ్రయముగా చేసికొన్నదానా, 5 నీ లోయలో జలములు ప్రవహించు చున్నవని నీవేల నీ
లోయలనుగూర్చి యతిశయించుచున్నావు? ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా ఈలాగు
సెలవిచ్చుచున్నాడు 6 – నేను నీచుట్టున్న వారందరివలన నీకు భయము పుట్టించుచున్నాను; మీరందరు శత్రువుని
కెదురుగా తరుమబడదురు, పారిపోవువారిని సమకూర్చు వాడొకడును లేకపోవును, అటుతరువాత చెరలోనున్న
అమ్మోనీయులను నేను రప్పించెదను; ఇదే యెహోవా వాక్కు. 7 సైన్యములకధిపతియగు యెహోవా ఎదోమునుగూర్చి
ఈలాగు సెలవిచ్చుచున్నాడు– తేమానులో జ్ఞానమికనేమియులేదా? వివేకులకు ఇక ఆలోచన లేకపోయెనా? వారి
జ్ఞానము వ్యర్థమాయెనా? 8 ఏశావును, విమర్శించుచు నేనతనికి కష్టకాలము రప్పించుచున్నాను; దదానీయులారా,
పారిపోవుడి వెనుకకు మళ్లుడి బహులోతున దాగుకొనుడి. 9 ద్రాక్షపండ్లు ఏరువారు నీయొద్దకు వచ్చిన యెడల
వారు పరిగెలను విడువరా? రాత్రి దొంగలు వచ్చినయెడల తమకు చాలునంత దొరుకువరకు నష్టము చేయుదురు
గదా? 10 నేను ఏశావును దిగంబరినిగా చేయుచున్నాను, అతడు దాగియుండకుండునట్లు నేనతని మరుగుస్థలమును
బయలు పరచుచున్నాను, అతని సంతానమును అతని స్వజాతివారును అతని పొరుగువారును నాశన మగుచున్నారు,
అతడును లేకపోవును. 11 అనాథులగు నీ పిల్లలను విడువుము, నేను వారిని సంరక్షించెదను, నీ విధవరాండ్రు
నన్ను ఆశ్రయింపవలెను. 12 యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాను– న్యాయముచేత ఆ పాత్రలోనిది త్రాగను
రానివారు నిశ్చయముగా దానిలోనది త్రాగుచున్నారే, నీవు మాత్రము బొత్తిగా శిక్షనొందక పోవుదువా? శిక్ష
తప్పించుకొనక నీవు నిశ్చయముగా త్రాగుదువు. 13 బొస్రా పాడుగాను అపహాస్యాస్పదముగాను ఎడారిగాను
శాపవచనముగాను ఉండుననియు, దాని పట్టణములన్నియు ఎన్నటెన్నటికి పాడుగానుండుననియు నా తోడని
ప్రమాణము చేసియున్నానని యెహోవా సెలవిచ్చుచున్నాడు. 14 యెహోవా యొద్దనుండి నాకు వర్తమానము
వచ్చెను; జనముల యొద్దకు దూత పంపబడియున్నాడు, కూడికొని ఆమెమీదికి రండియుద్ధమునకు లేచిరండి. 15
జనములలో అల్పునిగాను మనుష్యులలో నీచునిగాను నేను నిన్ను చేయుచున్నాను. 16 నీవు భీకరుడవు;
కొండసందులలో నివసించువాడా, పర్వత శిఖరమును స్వాధీనపరచుకొనువాడా, నీ హృదయగర్వము నిన్ను
మోసపుచ్చెను, నీవు పక్షిరాజువలె నీ గూటిని ఉన్నతస్థలములో కట్టుకొనినను అక్కడనుండి నిన్ను క్రింద పడద్రోసెదను;

ఇదే యెహోవా వాక్కు.17 ఎదోము పాడైపోవును, దాని మార్గమున నడుచువారు ఆశ్చర్యపడి దాని యిడుమలన్నియు
చూచి వేళాకోళము చేయుదురు.18 సొదొమయు గొమొఱ్ఱాయు వాటి సమీప పట్టణములును పడగొట్టబడిన
తరువాత వాటిలో ఎవడును కాపురముండక పోయినట్లును ఏ మనుష్యుడును అక్కడ కాపురముండడు, ఏ నరుడును
దానిలో బసచేయడు.19 చిరకాలము నిలుచు నివాసమును పట్టుకొనవలెనని శత్రువులు యొర్దాను ప్రవాహములో
నుండి సింహమువలె వచ్చుచున్నారు, నిమిషములోనే నేను వారిని దానియొద్దనుండి తోలివేయుదును, నేనెవని
నేర్పరతునో వానిని దానిమీద నియమించెదను; నన్ను పోలియున్న వాడై నాకు ఆక్షేపణ కలుగచేయువాడేడి?
నన్ను ఎదిరింపగల కాపరియేడి?20 ఎదోమునుగూర్చి యెహోవా చేసిన ఆలోచన వినుడి. తేమాను నివాసులనుగూర్చి
ఆయన ఉద్ధేశించినదాని వినుడి. నిశ్చయముగా మందలో అల్పులైన వారిని శత్రువులు లాగుదురు, నిశ్చయముగా
వారి నివాస స్థలము వారినిబట్టి ఆశ్చర్యపడును. 21 వారు పడిపోగా అఖండమైన ధ్వని పుట్టెను; భూమి దానికి
దద్దరిల్లుచున్నది, అంగలార్పు ఘోషయు ఎఱ్ఱసముద్రము దనుక వినబడెను.। 22 శత్రువు పక్షిరాజు వలె లేచి
యెగిరి బొస్రామీద పడవలెనని తన రెక్కలు విప్పుకొను చున్నాడు; ఆ దినమున ఎదోము బలాఢ్యుల హృదయములు
ప్రసవించు స్త్రీ హృదయమువలె ఉండును.

23 దమస్కును గూర్చిన వాక్కు -హమాతును అర్పాదును దుర్వార్త విని సిగ్గు పడుచున్నవిఅవి
పరవశములాయెను సముద్రము మీాద విచారము కలదు దానికి నెమ్మది లేదు

24 దమస్కు బలహీనమాయెను. పారిపోవలెనని అది వెనుకతీయుచున్నది. వణకు దానిని పట్టెను ప్రసవించు
స్త్రీని పట్టునట్లు ప్రయాసవేదనలు దానిని పట్టెను

25 ప్రసిద్ధిగల పట్టణము బొత్తిగా విడువబడెను.నాకు ఆనందమునిచ్చు పట్టణము బొత్తిగా విడువబడెను

26 ఆమె యౌవనులు ఆమె వీధులలో కూలుదురు ఆ దినమున యోధులందరు మౌనులైయుందురు
ఇదే సైన్యములకధిపతియగు యెహోవా వాక్కు

27 నేను దమస్కు ప్రాకారములో అగ్ని రాజబెట్టెదను. అది బెన్హదదు నగరులను కాల్చివేయును

28 బబులోనురాజైన నెబుకద్రెజరు కొట్టిన కేదారును గూర్చియు, హాసోరు రాజ్యములనుగూర్చియు యెహోవా
సెలవిచ్చినమాట -లేచి కేదారునకు వెళ్లుడి తూర్పుదేశస్థులను దోచుకొనుడి

29 వారి గుడారములను గొఱ్ఱెల మందలను శత్రువులు కొనిపోవుదురు. తెరలను ఉపకరణములను
ఒంటెలను వారు పట్టుకొందురు. నఖముఖాల భయమని వారు దానిమీద చాటింతురు

30 హాసోరు నివాసులరా, బబులోనురాజైన నెబుకద్రెజరు మీా మీాదికి రావలెనని ఆలోచన చేయుచున్నాడు.
మీామీాద పడవవలెను ఉద్ధేశముతో ఉన్నాడు. యెహోవా వాక్కు ఇదే
-పారిపోవుడి బహులోతున వెళ్లుడి. అగాధస్థలములలో దాగుడి

31 మీారు లేచి ఒంటరిగా నివసించుచు, గుమ్మములు పెట్టకయు గడియలు అమర్చకయు
నిశ్చింతగాను క్షేమముగాను నివసించు జనముమీాద పడుడి

32 వారి ఒంటెలుపు దోపుడుసొమ్ముగా ఉండును. వారి పశువులమందలు కొల్లసొమ్ముగా ఉండును
గడ్డపు ప్రక్కలను కత్తిరించుకొనువారిని నఖముఖాల చెదరగొట్టుచున్నాను. నలుదిక్కులనుండి

ఉపద్రవమును వారిమీదికి రప్పించుచున్నాను. ఇదే యెహోవా వాక్కు
33 హాసోరు చిరకాలము పాడై నక్కలకు నివాస స్థలముగా ఉండును అక్కడ ఏ మనుష్యుడును
కాపురముండడు. ఏ నరుడును బస చేయడు

34 యూదారాజైన సిద్కియా యేలుబడి ఆరంభములో యెహోవా వాక్కు ప్రవక్తయైన యిర్మీయాకు ప్రత్యక్షమై
ఏలామును గూర్చి ఈలాగు సెలవిచ్చెను 35– సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చినదేమనగా – నేను
ఏలాము యొక్క బలమునకు ముఖ్యాధారమైన వింటిని విరుచుచున్నాను. 36 నలుదిశలనుండి నాలుగు వాయువులను
ఏలామునిమీదికి రప్పించి, నలుదిక్కులనుండి వచ్చు వాయువులవెంట వారిని చెదరగొట్టుదును, వెలివేయబడిన
ఏలాము వారు ప్రవేశింపని దేశమేదియు నుండదు. 37 మరియు వారి శత్రువుల యెదుటను ఏలామును
భయపడజేయుదును, నా కోపాగ్ని చేతను వారిమీదికి నేను రప్పించుదును, వారిని నిర్మూలము 38 చేయువరకు
వారివెంట ఖడ్గము పంపుచున్నాను; ఇదే యెహోవా వాక్కు. 38 నా సింహాసనమును అచ్చటనే స్థాపించి ఏలాములో
నుండి రాజును అధిపతులును నాశనము చేయుదును; ఇదే యెహోవా వాక్కు 39 అయితే కాలాంతమున
చెరపట్టబడిన ఏలాము వారిని నేను మరల రప్పించెదను; ఇదే యెహోవా వాక్కు.

# Jeremiah 49

1 Concerning the Ammonites, thus saith the LORD; Hath Israel no sons? hath he no heir? why then doth their king inherit Gad, and his people dwell in his cities?

2 Therefore, behold, the days come, saith the LORD, that I will cause an alarm of war to be heard in Rabbah of the Ammonites; and it shall be a desolate heap, and her daughters shall be burned with fire: then shall Israel be heir unto them that were his heirs, saith the LORD.

3 Howl, O Heshbon, for Ai is spoiled: cry, ye daughters of Rabbah, gird you with sackcloth; lament, and run to and fro by the hedges; for their king shall go into captivity, and his priests and his princes together.

4 Wherefore gloriest thou in the valleys, thy flowing valley, O backsliding daughter? that trusted in her treasures, saying, Who shall come unto me?

5 Behold, I will bring a fear upon thee, saith the Lord GOD of hosts, from all those that be about thee; and ye shall be driven out every man right forth; and none shall gather up him that wandereth.

6 And afterward I will bring again the captivity of the children of Ammon, saith the LORD.

7 Concerning Edom, thus saith the LORD of hosts; Is wisdom no more in Teman? is counsel perished from the prudent? is their wisdom vanished?

8 Flee ye, turn back, dwell deep, O inhabitants of Dedan; for I will bring the calamity of Esau upon him, the time that I will visit him.

9If grapegatherers come to thee, would they not leave some gleaning grapes? if thieves by night, they will destroy till they have enough.

10But I have made Esau bare, I have uncovered his secret places, and he shall not be able to hide himself: his seed is spoiled, and his brethren, and his neighbours, and he is not.

11Leave thy fatherless children, I will preserve them alive; and let thy widows trust in me.

12For thus saith the LORD; Behold, they whose judgment was not to drink of the cup have assuredly drunken; and art thou he that shall altogether go unpunished? thou shalt not go unpunished, but thou shalt surely drink of it.

13For I have sworn by myself, saith the LORD, that Bozrah shall become a desolation, a reproach, a waste, and a curse; and all the cities thereof shall be perpetual wastes.

14I have heard a rumour from the LORD, and an ambassador is sent unto the heathen, saying, Gather ye together, and come against her, and rise up to the battle.

15For, lo, I will make thee small among the heathen, and despised among men.

16Thy terribleness hath deceived thee, and the pride of thine heart, O thou that dwellest in the clefts of the rock, that holdest the height of the hill: though thou shouldest make thy nest as high as the eagle, I will bring thee down from thence, saith the LORD.

17Also Edom shall be a desolation: every one that goeth by it shall be astonished, and shall hiss at all the plagues thereof.

18As in the overthrow of Sodom and Gomorrah and the neighbour cities thereof, saith the LORD, no man shall abide there, neither shall a son of man dwell in it.

19Behold, he shall come up like a lion from the swelling of Jordan against the habitation of the strong: but I will suddenly make him run away from her: and who is a chosen man, that I may appoint over her? for who is like me? and who will appoint me the time? and who is that shepherd that will stand before me?

20Therefore hear the counsel of the LORD, that he hath taken against Edom; and his purposes, that he hath purposed against the inhabitants of Teman: Surely the least of the flock shall draw them out: surely he shall make their habitations desolate with them.

21The earth is moved at the noise of their fall, at the cry the noise thereof was heard in the Red sea.

22Behold, he shall come up and fly as the eagle, and spread his wings over Bozrah: and at that day shall the heart of the mighty men of Edom be as the heart of a woman in her pangs.

23Concerning Damascus. Hamath is confounded, and Arpad: for they have heard evil tidings: they are fainthearted; there is sorrow on the sea; it cannot be quiet.

24Damascus is waxed feeble, and turneth herself to flee, and fear hath seized on her: anguish and sorrows have taken her, as a woman in travail.

25How is the city of praise not left, the city of my joy!

26Therefore her young men shall fall in her streets, and all the men of war shall be cut off in that day, saith the LORD of hosts.

27And I will kindle a fire in the wall of Damascus, and it shall consume the palaces of Benhadad.

28Concerning Kedar, and concerning the kingdoms of Hazor, which Nebuchadrezzar king of Babylon shall smite, thus saith the LORD; Arise ye, go up to Kedar, and spoil the men of the east.

29Their tents and their flocks shall they take away: they shall take to themselves their curtains, and all their vessels, and their camels; and they shall cry unto them, Fear is on every side.

30Flee, get you far off, dwell deep, O ye inhabitants of Hazor, saith the LORD; for Nebuchadrezzar king of Babylon hath taken counsel against you, and hath conceived a purpose against you.

31Arise, get you up unto the wealthy nation, that dwelleth without care, saith the LORD, which have neither gates nor bars, which dwell alone.

32And their camels shall be a booty, and the multitude of their cattle a spoil: and I will scatter into all winds them that are in the utmost corners; and I will bring their calamity from all sides thereof, saith the LORD.

33And Hazor shall be a dwelling for dragons, and a desolation for ever: there shall no man abide there, nor any son of man dwell in it.

34The word of the LORD that came to Jeremiah the prophet against Elam in the beginning of the reign of Zedekiah king of Judah, saying,

35Thus saith the LORD of hosts; Behold, I will break the bow of Elam, the chief of their might.

36And upon Elam will I bring the four winds from the four quarters of heaven, and will scatter them toward all those winds; and there shall be no nation whither the outcasts of Elam shall not come.

37For I will cause Elam to be dismayed before their enemies, and before them that seek their life: and I will bring evil upon them, even my fierce anger, saith the LORD; and I will send the sword after them, till I have consumed them:

38And I will set my throne in Elam, and will destroy from thence the king and the princes, saith the LORD.

39But it shall come to pass in the latter days, that I will bring again the captivity of Elam, saith the LORD.